
# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- దామోదర్ రాజనర్సింహ
- పార్టీపై విశ్వాసంతో చేరికలు
- ఆవుల రాజిరెడ్డి

2




తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, ఫిబ్రవరి 1, 2026 | సంపుటి-2 సంచిక-43 పేజీలు-10
The Largest Readers Local Digital Daily


- సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన అధికారులు
- సిట్ అధికారులకు నోటీస్ ఇచ్చే అధికారమే లేదు
- రాజ్యాంగ హక్కులను కాలరాయడమే
- నందినగర్‌లోనే స్టేట్‌మెంట్ రికార్డు చేయాలి
- సిట్ అధికారుల తీరుపై మాజీ సీఎం కేసీఆర్ ఆగ్రహం

3




★రాజ్యాంగం కల్పించిన తన హక్కులను సిట్ అధికారులు కాలరాశారు...సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకు వ్యతిరేకం...సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కడమే..అసలు సిట్ అధికారులకు నోటీసు ఇచ్చే అధికారమే లేదు..★ అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సిట్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ అధికారులు తనను విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసిన విషయంలో కేసీఆర్ అధికారుల తీరును ఎండగడుతూ జవాబునిచ్చారు. రెండు సార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలకు అతిక్రమించి ఇచ్చారని తెలిపారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# సిట్ వ్యవహారం చట్టాలకు వ్యతిరేకం!







## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### తనను ఆదరిస్తే 5వ వార్డును ప్రగతి పథంలోకి తీసుకెళ్తా

- గత పాలకులు చేసిందేమీ లేదు
- బీజేపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం
- ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటా..
- సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా..
- బీజేపీ అభ్యర్థి పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్త

5




4

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్
- ఇస్నాపూర్ లో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

## గుమ్మడిదల మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటాలి

- ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి




4

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- దామోదర్ రాజనర్సింహ
- పార్టీపై విశ్వాసంతో చేరికలు
- ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్ జనవరి 31 (సిరి న్యూస్) :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రాజకీయము రోజురోజుకు వేడెక్కుతుంది కౌన్సిలర్ గా పోటీ చేద్దాం అనుకున్న ఆశావాదులకు పార్టీ నుండి టికెట్ రాకపోవడంతో నిరాశ చెంది మరొక పార్టీలకు మారుతున్నారు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సాపూర్ మాజీ జెడ్పిటిసి చౌటి మాధవి జగదీష్ బీఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ రాకపోవడంతో వారి అనుచరులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి నూతనంగా చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ ప్రజాసేవ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఇన్చార్జ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ,ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గంలో మరింత బలపడుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల అధ్యక్షులు మల్లేశం,రాజు యాదవ్ నాయకులు, కార్యకర్తలు,ఉన్నారు





# జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ప్రచారం

**తూప్రాన్ జనవరి 31సిరి న్యూస్:** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థి కొక్కొండ దీపక్ రెడ్డి శనివారం రోజు నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు దీపక్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తూప్రాన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలుపుతూ గడప గడప ప్రచారం నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు అమలు చేసి ప్రజలకు అందిస్తున్నామని గృహజ్యోతి ఇందిరమ్మ ఇల్లు ఉచిత బస్సు ప్రయాణం వ్యవసాయ పనిముట్లు రేషన్ కార్డులు కొత్త పింఛన్లు ఇందిరమ్మ చీరలు సన్న బియ్యం గ్యాస్ సబ్సిడీ రైతులకు రుణమాఫీ ఎన్నో పథకాలు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని దీపక్ రెడ్డి తెలిపారు కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణా రెడ్డి ఇస్లాంపూర్ సర్పంచ్ సంతోష్ రెడ్డి లక్ష్మారెడ్డి మాజీ ఎంపిటిసి వెంకటేష్ శివ కాంగ్రెస్ నాయకులు ప్రజలు ప్రచారం నిర్వహించారు.

# జోరుగా ప్రచారం

**నర్సాపూర్ జనవరి 31 (సిరి న్యూస్) :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని 13 వ వార్డ్ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనసూయ అశోక్ గౌడ్ ప్రచారం శనివారం జోరుగా సాగింది ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు తో పాటు తెలంగాణలో గత 10 సంవత్సరాలలో కాలంలో బి ర్ ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను పథకాలను ఓటర్లకు వివరిస్తూ ఇంటి ఇంటికి ప్రచారం చేశారు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# 12వ వార్డులో పులి మామిడి మమత రాజు ప్రచారం

**సదాశివపేట. జనవరి 31 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత తన వార్డు ప్రజలతో మమేకమై అందరితో కలిసి మెలిసి ప్రతి గడప గడప తిరుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటువేసి భారీ మెజారిటీ అందించాలన్నారు. ఈ సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం నా భర్త అయిన పులిమామిడి రాజును 12వ వార్డు తరపున మాపై నమ్మకం ఉంచి మీరందరూ మీ యొక్క అమూల్యమైన ఓటును వేసి గెలిపించారని గుర్తుచేశారు. 12 వ వార్డులో ప్రతి వాడలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి వాటిని తీర్చామని, ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో రకంగా మాకు తోచిన సహాయాన్ని అందించామని, ఇంకా రానున్న రోజుల్లో కూడా మా యొక్క సేవలను 12 వ వార్డు ప్రజలకు అందిస్తామని, అదేవిధంగా ఇప్పుడు కూడా మన వార్డును ఇంకా అభివృద్ధి చేసుకోవడానికి మీరందరూ ఏకమై మాపై నమ్మకం ఉంచి ఈసారి భారీ మెజారిటీ అందించాలని విజ్ఞప్తి చేశారు. నేను చెప్పడం కాకుండా మీరే గమనించి, మన వార్డు అభివృద్ధిని చూసి, ఓటెయ్యాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మాధవి, శశికళ, రాణి, పుష్పమ్మ, కృష్ణవేణి, అనిత, అనిల్, గుణాకర్, వేణు, చిన్న, జిజ్జు, రాము, సోమ శంకర్, ఫయాజ్, జబ్బార్, ఫహీం, ఇలియాస్, మల్లేశం, శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, సురేష్, చోటు, షకీల్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు మరియు ఉషాకిరణ్ యూత్ సభ్యులు,12వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో



# సిట్ వ్యవహారం చట్టాలకు వ్యతిరేకం!

### సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన అధికారులు
### సిట్ అధికారులకు నోటీస్ ఇచ్చే అధికారమే లేదు
### రాజ్యాంగ హక్కులను కాలరాయడమే
### నందినగర్‌లోనే స్టేట్‌మెంట్ రికార్డు చేయాలి
### సిట్ అధికారుల తీరుపై మాజీ సీఎం కేసీఆర్ ఆగ్రహం




(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

*రాజ్యాంగం కల్పించిన తన హక్కులను సిట్ అధికారులు కాలరాశారు... సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకు వ్యతిరేకం... సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కడమే.. అసలు సిట్ అధికారులకు నోటీసు ఇచ్చే అధికారమే లేదు..*అని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సిట్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ అధికారులు తనను విచారణకు హాజరుకావాలని నోటీసు లు జారీ చేసిన విషయంలో కేసీఆర్ అధికారుల తీరును ఎండగడుతూ జవాబునిచ్చారు. రెండు సార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలకు అతిక్రమించి ఇచ్చారని తెలిపారు. అధికారులు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటం వల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. దాంతో పాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను, తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని తన నివాసానికే పంపాలని చెప్పానని తెలిపారు. కానీ గుర్తు తెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలిసిందని, ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నానని తెలిపారు. ఇది భారత రాజ్యాంగం, చట్టం, సుప్రీంకోర్టు పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదనే విషయం స్పష్టమవుతుందని చెప్పారు. గతంలో సుప్రీంకోర్టు సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సిబిఐ అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశించిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొందని గుర్తు చేశారు. సీఆర్పీసీ 160 నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలన్నారు. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని విమర్శించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ వారు విస్మరించారని చెప్పారు. దీంతో వారు ఇచ్చిన రెండవ నోటీసు చట్టబద్ధంగా అందలేదని, అది చెల్లదని స్పష్టం చేశారు. తాను వారి పోలీస్ స్టేషన్ పరిధిలో గానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలో గానీ నివసించడం లేదన్నారు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదని, ఈ నోటీసు నన్ను కట్టడి చేసే అధికారం లేదని వివరించారు. ఎలక్షన్ అఫిడవిట్ లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదన్నారు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యమన్నారు. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశమని, అక్కడే నా స్టేట్మెంట్ రికార్డ్ చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. హరీష్‌రావు అఫిడవిట్ లో సిద్దిపేట అని చిరునామా ఉన్నప్పటికీ హైదరాబాద్ లో నోటీసు ఇచ్చారని, ఇది సిట్ అధికారుల ద్వంద్వ ప్రమాణాలను సూచిస్తుం దన్నారు. చట్టం ప్రకారం నా స్టేట్మెంట్ ను ఎర్రవల్లిలోనే రికార్డ్ చేయాలన్నారు. అయితే చట్టపరమైన అంశాలు ఎలా ఉన్నప్పటికీ, మాజీ ముఖ్యమంత్రిగా, ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడిగా, బాధ్యతాయుతమైన భారత పౌరుడిగా దర్యాప్తుకు సహకరించాలని నిర్ణయించుకున్నానని స్పష్టం చేశారు. తాను ఆదివారం 3 గంటలకి నందినగర్ లో అందుబాటులో ఉంటానని, ఇక్కడే సిట్ అధికారులు స్టేట్మెంట్ రికార్డ్ చేయాలని పట్టుబట్టినందున అక్కడే అందుబాటులో ఉంటానని కేసీఆర్ ప్రకటించారు.



# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్
- ఇస్నాపూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం




**పటాన్ చెరు, జనవరి 31 (సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికలలో ప్రతీ ఒక్కరూ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్ పార్టీ కార్యాలయంలో ఈ రోజు బీఆర్ఎస్ పార్టీ సమావేశం విజయవంతంగా నిర్వహించబ




డింది. ఈ సమావేశాన్ని పటాన్‌చెరు మాజీ జెడ్‌పీటీసీ గడిల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో, ఇస్నాపూర్ మున్సిపాలిటీకి చెందిన ముఖ్యమైన బీఆర్ఎస్ నాయకుల సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ల ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం, రాబోయే ఎన్నికల వ్యూహాలపై కీలక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యకర్తల కు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ జెడ్‌పీటీసీ గడిల శ్రీకాంత్ గౌడ్, ఘణాపూర్ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు మెరాజ్ ఖాన్, పృథ్వీ రాజ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ లోని ప్రతి వార్డులో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కారానికి కృషి చేయడం, కార్యకర్తలను సమన్వయం తో ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీని ఘన విజయం దిశగా నడిపించేందుకు అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. ప్రతి వార్డులో పార్టీ బలాన్ని మరింత పెంచుతూ, ప్రజల మధ్య బీఆర్ఎస్ సంక్షేమ పాలనను విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా ఇస్నాపూర్, మున్సిపాలిటీ లో బీఆర్ఎస్ విజయం ఖాయం చేసి, పార్టీ జెండాను ఘనంగా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు.





# గుమ్మడిదల మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటాలి

- ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

**గుమ్మడిదల, జనవరి 31 (సిరి న్యూస్):** గుమ్మడిదల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి సూచించారు. శనివారం గుమ్మడిదల మున్సిపాలిటీలోని సిజిఆర్ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శశిధర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజలతో నేరుగా మమేకమయ్యే అవకాశం కల్పిస్తాయని, పార్టీ బలాన్ని ప్రతి వార్డులో స్పష్టంగా చూపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై పార్టీ విధానాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు



ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజలు మున్సిపల్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ, మళ్లీ అదే అభివృద్ధి దిశకు బీఆర్ఎస్ అవసరమని స్పష్టంగా చెప్పాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ప్రతి వార్డులో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. వ్యక్తిగత అభిప్రాయాలు పక్కనబెట్టి పార్టీ విజయం కోసం కృషి చేయాలని, ప్రజల్లో పార్టీపై నమ్మకం మరింత బలపడేలా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో గుమ్మడిదల మున్సిపాలిటీ కోఆర్డినేటర్ మాణిక్యం, తొంట అంజయ్య మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# జోరుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

- బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి తాలుక విజయ లక్ష్మి లక్ష్మణ్

ఆందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో5 వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ బల పరిచిన అభ్యర్థి తాలుక విజయ లక్ష్మి లక్ష్మణ్ అవార్డు ప్రజలను చేస్తున్నటువంటి ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీని వచ్చిన ప్రతి ఒక్క సమస్యలను పరిష్కరిస్తూ . ఆయన పనులు చేయడానికి సిద్ధంగాఉన్న అని ఆయన అన్నారు.పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే కాలనీ తో పాటు ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ లో ఉన్న 5వార్డులు డెవలప్మెంట్ అవుతుందని ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లకు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం ముందుకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో: పెండ గోపాల్, ఉషయ్య, సుభాష్, తుపురం సురేష్, కనుక రావు,కోట చంద్రం, తాలుక అనిల్, తుడం రాజు, బేగారి ప్రసాద్, తుడం పోచయ్య, శ్రీకాంత్ రెడ్డి, బట్ట చెన్నయ్య, బలమణి, సత్యమ్మ, బండి అరుంధతి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

తనను ఆదరిస్తే 5వ వార్డును ప్రగతి పథంలోకి తీసుకెళ్తా

- గత పాలకులు చేసిందేమీ లేదు..
- బీజేపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం
- ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటా..
- సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా..
- బీజేపీ అభ్యర్థి పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్త





**రామాయంపేట, జనవరి 31 (సిరి న్యూస్):** తన వార్డులో ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే 5వ వార్డు ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని ఆ వార్డు బిజెపి అభ్యర్థి పబ్బ చంద్రకళ సత్యనారాయణ హామీ ఇచ్చారు. శనివారం ఆమె తన వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాజకీయాలకు తాను కొత్తగా వస్తున్నాననీ, ప్రజల మద్దతుతో 5వ వార్డులో పోటీ చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. అన్ని రంగాల్లో రామాయంపేట పట్టణం అభివృద్ధిలో వెనకబడిపోయిందని, గత పాలకులు చేసిన అభివృద్ధి ఏమి లేదని ఆమె విమర్శించారు. బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే, రామాయంపేట పట్టణం అన్ని రంగాల్లో ముందుకెళ్తుందని ఆమె భరోసా ఇచ్చారు. తన వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతుందని పబ్బ చంద్రకళ సత్యనారాయణ వెల్లడించారు. రామాయంపేట మున్సిపాలిటీలో ఉన్న ప్రజలందరూ మమ్మల్ని ఆశీర్వదిస్తే తాము చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటామని ఆమె తెలిపారు. ఈ ఒక్క సారి తనకు అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆమె కోరారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని చంద్రకళ సత్యనారాయణ హామీ ఇచ్చారు.

**పబ్బ చంద్రకళ సత్యనారాయణ**
**రామాయంపేట మున్సిపాలిటీ 5వ వార్డు అభ్యర్థి**

# శివాజీ విగ్రహం ఏర్పాటుపై వదంతులు సృష్టించొద్దు

- సీఐ వెంకట రాజు గౌడ్



**నార్సింగి, జనవరి 31 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలో నిర్మాణం లో ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహం పై వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని రామాయంపేట సీఐ వెంకట్ రాజా గౌడ్ హెచ్చరించారు. నార్సింగి లో శివాజీ విగ్రహ ఏర్పాటు చేయడం పై కొందరు అభ్యంతరం చేశారంటూ వాట్సాప్ గ్రూపు లలో మెసేజ్ లు వైరల్ కావడంతో సీఐ వెంకట్ రాజా గౌడ్, స్థానిక ఎస్ఐ బీమరి సృజన, సిబ్బంది తో పాటు స్వయంగా నార్సింగి కి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీఐ స్థానిక యువత, నాయకులు, సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశం గౌడ్, తహసీల్దార్ గ్రేస్ బాయి, ఈ.ఓ నాగ భూషణం తో శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశంలోనే మాట్లాడారు. సోషల్ మీడియా లో ప్రచారం జరిగినట్లుగా ఇప్పటి వరకు శివాజీ విగ్రహం ఏర్పాటు పై ఎవరూ అభ్యంతరం చేయలేదన్న విషయం విచారణలో వెల్లడైనట్లు సీఐ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన కొందరు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు కు స్థలం కేటాయించాలని ఈఓ నాగభూషణం కు వినతిపత్రం అందచేసారని, కానీ శివాజీ విగ్రహ స్థాపనకు ఎలాంటి అభ్యంతరం తెలుపలేదని, దానినే కొందరు వక్రీకరిస్తూ శివాజీ విగ్రహం ఏర్పాటు పై అభ్యంతరాలు చేస్తున్నారని వదంతులు సృష్టించారని అన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలను కుంటున్న ప్రదేశంలో భవిష్యత్తు లో రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, ఆ అంశాన్ని మరోసారి పరిశీలించాలని, అవసరమైన అన్ని అనుమతులు తీసుకుని భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లు అన్నింటినీ పోలీసులు పర్యవేక్షిస్తున్నారని సీఐ వెంకట్ రాజా గౌడ్ తెలిపారు.

# అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం

- రాంపూర్ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా
- సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్



**కుల్చారం జనవరి 31 (సిరి న్యూస్) :** కొల్చారం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే నా లక్ష్యమని సర్పంచ్ నే ల్లి సంగమేశ్వర్ తెలిపారు శనివారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో తాగునీటి సమస్య ఉన్న నాలుగో వార్డ్ లో నూతనంగా బోరు వేశారు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల ఇరువైపులా మొరం వేయడం జరిగిందని పేర్కొన్నారు పారిశుధ్యం కార్మికులతో గ్రామంలో మురికి కాలువలను తీయడం జరిగిందని తెలిపారు అలాగే ప్రజల దాహార్తి సమస్యను పరిష్కరించడం కోసం ప్రత్యేక దృష్టి పెడదామని తెలిపారు గ్రామాన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీ తీర్చిదిద్దడమే నా లక్ష్యమని పేర్కొన్నారు పేద ప్రజల కోసం గ్రామంలో ఏ సమస్య ఉన్నా అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరించే అంతవరకు కృషి చేస్తానన్నారు విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో తిరిగి ఎక్కడ ఎక్కడ కరెంటు స్తంభాలు వైర్ల సమస్యలు ఉన్నాయని పరిశీలించిరూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు రాంపూర్ ఇంద్రనగర్ కాలనీలో మెయిన్ వేరు ఇండ్లపై నుంచి వెళ్లడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఏ ఈ. మహమూద్ లైన్మెన్ అప్సర్ ఉప సర్పంచ్ శ్రీశైలం వార్డు సభ్యులు రాందాస్ స్వరూప బాలమని మంగమ్మ సాయిలు సునీత గ్రామస్తులు గోవర్ధన్ రెడ్డి పోచయ్య మోహన్ ప్రశాంత్ గురు ప్రసాద్ అనిల్ రవి గణేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు..

# స్ట్రీట్ లైట్ ల నిర్మాణానికి భూమి పూజ



**మనోహరాబాద్, జనవరి 31. సిరి న్యూస్ :** స్ట్రీట్ లైట్ ల నిర్మాణానికి సర్పంచ్ చిత్ర రఘు భూమి పూజ చేశారు. మండలంలోని కూచారం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 20 లక్షలతో ఏర్పాటు చేసే స్ట్రీట్ లైట్ల నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. 44వ జాతీయ రహదారి నుండి మొదలుకొని గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహం వరకు డివైడర్ మధ్యలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. గత ఆరేళ్ల క్రితం జాతీయ రహదారి నుండి గ్రామంలోకి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టి మధ్యలో డివైడర్ నిర్మించారు. అప్పటినుండి నేటి వరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయక పోవడంతో ఈ రోడ్డు అంతా చీకటి మయంగా ఉండడంతో గ్రామానికి కాలినడకన వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేయడం వల్ల నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ చిత్ర రఘు తెలిపారు. వార్డు సభ్యులు విజయ్ నాయక్, మహేష్, ప్రసాద్, భాను, మధురెడ్డి, కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీ నరసింహా గౌడ్, సురేందర్ రెడ్డి, యాదిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

# ప్రజాబాటలో కార్యక్రమంలో విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ




**నర్సాపూర్ జనవరి 31(సిరి న్యూస్) :** నర్సాపూర్ మండలం ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట గ్రామంలో విద్యుత్ అధికారులు సర్పంచ్ నీరుడి తుల్జమ్మ. బిక్షపతి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి వార్డులలో విద్యుత్ సమస్యలను అధికారులు రమణ రెడ్డి ఏ ఇ రమణ మూర్తి తెలుసుకొని గ్రామంలో సర్పంచ్ సూచన మేరకు ఉన్న ఎల్ టి లైన్ విద్యుత్ స్తంభాలు పునరు ద్ధరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్. లైన్ ఇన్స్పెక్టర్ ఉస్మాన్. వార్డు సభ్యులు ఆంజనేయులు కృష్ణ ప్రవీణ్. లైన్మెన్ రాజ్ కుమార్. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

- సర్పంచ్ పావని మహేందర్



**వెల్దుర్తి, జనవరి 31, (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం రామయ్యపల్లి గ్రామంలోని బుడగ జంగాల కాలనీలో పర్వం పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో, ఈ విషయం తెలుసు కున్న వెంటనే స్పందించిన రామయ్యపల్లి గ్రామ సర్పంచ్ పావని మహేందర్, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధుల నుండి రూ.5,000/-ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, కష్టకాలంలో భరోసా ఇస్తున్న సర్పంచ్ పావని మహేందర్ సేవలు గ్రామ ప్రజల మనసుల్లో నిలిచి పోతున్నాయి. ఇలాంటి నాయకత్వమే గ్రామానికి నిజమైన బలం అని స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# రైతులు యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్




**నార్సింగి, జనవరి 31 (సిరి న్యూస్) :** మండల కేంద్రం లోని ఎరువుల దుకాణాలను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్ తో పాటు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దేవ్ కుమార్ మాట్లాడుతూ జనవరి 31 నుంచి యూరియా బుకింగ్ ఆప్ జిల్లా వ్యాప్తంగా అమలు లోకి వచ్చిందని తెలిపారు. ఈ ఆప్ తో యూరియా పొందడం సులభమని, యూరియా కోసం గంటల తరబడి లైన్ లలో వేచి ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. ఒక సారి ఈ ఆప్ ను ఫోన్ లో డౌన్లోడ్ చేసుకున్నాక రైతు ఇంటి వద్దనే ఉండి తనకు అనుకూలమైన చోట నుంచి యూరియా తీసుకోవచ్చని తెలిపారు. ఈ ఆప్ ద్వారా ఏ దుకాణంలో ఎంత యూరియా ఉందన్న విషయం తెలుసుకోవచ్చని, తన వ్యవసాయ పొలం విస్తీర్ణం వంటి వివరాలు నమోదు చేస్తే కావలసిన యూరియా పరిణామం కూడా తెలుస్తుందని, తద్వారా రైతుకు అనవసర యూరియా ఖర్చులు కూడా ఆదా అవుతాయని అన్నారు. యూరియా బుకింగ్ ఆప్ పై రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులకు సంప్రదించాలని అన్నారు.



# తెల్లాపూర్‌లో ఘనంగా గద్దర్ జయంతి

- గళం ప్రెసిడెంట్, మట్టి మేధావి కొల్లూరి సత్తయ్య, ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



**రామచంద్రాపురం(సిరి న్యూస్ 31) :** ప్రజాయుద్ధనౌక గదర్ జయంతిని పురస్కరించుకుని తెల్లాపూర్‌లోని గద్దర్ సర్కిల్ వద్ద గద్దర్ గళం ఆధ్వర్యంలో జయంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్, గద్దర్ కుమార్తె డా. గుమ్మడి వెన్నెల, తెలంగాణ ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్, డా. జేబీ రాజు, పాశం యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు గద్దర్ విగ్రహానికి నివాళ్లర్పించి మాట్లాడారు, బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను అందిరికీ సమానంగా దక్కాలని గదర్ ఉద్యమించాడని అన్నారు. తన ఆట పాటతో తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోశాడని, గద్దర్ లేకపోతే తెలంగాణ ఉద్యమమే లేదన్నారు. గద్దర్ విగ్రహ ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్షకు దిగిన మాజీ కౌన్సిలర్ భరత్ కృషి ఎప్పటికీ మరవలేనిదని చెప్పారు. అనంతరం గద్దర్ గళం అధ్యక్షుడు సత్తయ్య మాట్లాడుతూ కార్మికులు, కర్షకులను ఐక్యం చేసి వారి హక్కులపై గదర్ పోరాడారని గుర్తు చేశారు. గద్దర్ ప్రజాసేవను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెల్లాపూర్‌లో 10 ఎకరాల్లో గద్దర్ స్మృతి వనం ఏర్పాటు చేయబోతోందని తెలిపారు. మాజీ కౌన్సిలర్ భరత్ మాట్లాడుతూ గద్దర్ ఆశయాలను కొనసాగించే ప్రతి ఒక్కరిలో గద్దర్ బ్రతికే ఉంటాడన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గద్దర్ స్మృతి వనాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గద్దర్ గళం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ ఫిట్‌నెస్ ఛాంపియన్‌షిప్ - 2026లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రైజ్ మనీ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ యాదవ్, సీపీ రెడ్డి, బాలయ్య, బాబుగౌడ్, గుల్లి రవీందర్, శ్రీను, గద్దర్ గళం సభ్యులు, తెల్లాపూర్ తాజా మాజీ లీడర్లు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు అండగా నిలిచిన ఐలాపూర్ మాణిక్ యాదవ్





**అమీన్ పూర్, జనవరి 31 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధి బీరంగూడ నుంచి కిష్టారెడ్డిపేట్ వెళ్లే ప్రధాన రహదారిపై చిన్నపాటి షెడ్లు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులకు బీఆర్ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ అండగా నిలిచారు. రోడ్డు విస్తరణ లేదా ఆక్రమణల తొలగింపులో భాగంగా జీహెచ్ఎంసీ అధికారులు షెడ్లను కూల్చివేయడానికి సిద్ధమవుతున్న సమయంలో విషయం తెలుసుకున్న మాణిక్ యాదవ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వ్యాపారస్తులకు అండగా నిలిచారు. తమ జీవనాధారం కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేసిన వ్యాపారుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆయన, పేదలు ఈ షెడ్లపైనే ఆధారపడి జీవిస్తున్నారని, వారికి కొంత సమయం ఇవ్వాలని కోరారు. ట్రాఫిక్‌కు లేదా రోడ్డుకు అడ్డంగా ఉన్న నిర్మాణాలను వ్యాపారులే స్వచ్ఛందంగా తొలగిస్తారని అధికారులకు తెలియజేశారు. మాణిక్ యాదవ్ చొరవతో అధికారులతో సమన్వయం కుదిరి, ప్రస్తుతానికి షెడ్ల కూల్చివేతను నిలిపివేయడంతో చిరు వ్యాపారులకు ఊరట లభించింది. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ, "పేదవాడి కడుపు కొట్టవద్దు. వారికి ప్రత్యామ్నాయం చూపే వరకు సమయం ఇవ్వాలి. బతుకుదెరువు కోసం పోరాడే సామాన్యులకు ఎప్పుడూ అండగా ఉంటాను" అని తెలిపారు. సమయానికి స్పందించి తమ గూడు కూలిపోకుండా అడ్డుకున్నందుకు చిరు వ్యాపారులు మరియు స్థానికులు ఐలాపూర్ మాణిక్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చర్యపై స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.

## షెడ్ల కూల్చివేతను అడ్డుకొని సమయం కావాలని కోరిన బీఆర్ఎస్ నాయకుడు

- ఇది కాంగ్రెస్ కక్ష్య సాధింపు చర్య
- కేసీఆర్ ఆర్మీ వాట్సాప్ గ్రూప్స్ క్రియేటర్, ప్రముఖ ప్రవాస భారతీయుడు రవి దన్నపునేని' ధ్వజం



**సంగారెడ్డి జనవరి 31 (సిరి న్యూస్) :** అతనికి కెసిఆర్ అన్నా, బి.ఆర్.యస్ పార్టీ అన్నా ఎంతో అభిమానం. తెలంగాణ లోని జగిత్యాలకు చెందిన రవి దన్నపునేని ఎల్లలు దాటి ఎక్కడో అమెరికా లోని న్యూ జెర్సీ లో వ్యాపారం చేస్తున్నారు. తన వ్యాపారం లో నిత్యం ఎంతో బిజీగా ఉన్నా ఖాళీ సమయాన్ని మాత్రం బి.ఆర్.యస్ పార్టీ అభివృద్ధికి కేటాయిస్తారు. గులాబీ దళపతి, ఉద్యమ నేతపై ఉన్న అభిమానంతో నేడు కెసిఆర్ ఆర్మీ పేరుతో ఒక్కొక్కటి గా వాట్సాప్ గ్రూపులు తయారు చేస్తున్నారు. బి.ఆర్.యస్ అభిమానులైన కెసిఆర్ సైన్యాన్ని ఒక్కో గ్రూపులో వెయ్యి మందితో ఇప్పటి వరకు ఐదు గ్రూపులు పూర్తి చేసి ఆరవ గ్రూపును కూడా ఇటీవల తయారు చేశారు. సుమారు పదిహేను మంది కంటెంట్ రైటర్స్ ను తయారుచేసుకొని వారితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, ఎన్నో ప్రగల్భాలు పలికి అధికారం లోకి వచ్చిన అనంతరం గాలికి వదిలేసి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు విధానాలను నిత్యం ఎండగట్టే కథనాలను తయారుచేయించి కెసిఆర్ ఆర్మీ గ్రూపుల సభ్యుల ద్వారా తెలంగాణ లోని ప్రతి గ్రామ, మండల, జిల్లాల లోని వివిధ వాట్సాప్ గ్రూపులకు పంపిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ తప్పిదాలు, నిజనిజాలను గ్రామ స్థాయిలో ప్రతి వ్యక్తి కి వెళ్ళేవిధంగా ఈ కెసిఆర్ ఆర్మీ సైన్యం తో సందేశాలను జారీ చేయిస్తుంటారు. కెసిఆర్ ఆర్మీ ఆరవ గ్రూపు ప్రారంభించిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమ నేత కెసిఆర్ కు సిట్ ద్వారా నోటీసులు పంపడం పై మండిపడుతూ ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ కక్ష్య సాధింపు చర్యేనని కాంగ్రెస్ ప్రభుత్వం పై తనదైన శైలిలో విరుచ

# జాతీయ రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి



- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, జనవరి 31 (సిరి న్యూస్)** :బిహెచ్ఇఎల్ చౌరస్తా నుండి రుద్రారం గణేష్ గడ్డ మీదుగా సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా కొనసాగుతున్నాయని, సర్వీస్ రోడ్లు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకుని వచ్చి... ప్రధాన రహదారి పనులను చేపట్టాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం పటాన్ చెరు పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారి సంస్థ అధికారులు, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామచంద్రాపురం, పటాన్ చెరు, ముత్తంగి ప్రాంతాలలో రహదారి విస్తరణ పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. సర్వీస్ రోడ్లు అసంపూర్తిగా ఉండటం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు వాహనదారులు ప్రమాదాలకు గురై చనిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వైపు నుండి సంపూర్ణ సహకారం అందిస్తున్న పనులు ఎందుకు పూర్తి కావడం లేదని ఆయన ప్రశ్నించారు. రాబోయే నెల రోజుల్లో గా సర్వీస్ రోడ్లు పూర్తి చేయాలని లేని పక్షంలో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రహదారుల నిర్మాణ సమయంలో ప్రభుత్వ శాఖలతో ఇబ్బందులు ఎదురైతే సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణను ఆదేశించారు.

# జర్నలిస్ట్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

- జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేస్తా
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి: జనవరి 31 (సిరి న్యూస్) :** సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రూపొందించిన 2026 డైరీని శనివారం సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వం కృషి చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం నూతన జీఓని తీసుకొచ్చి జర్నలిస్టులకు కలరాస్తుందని విమర్శించారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం కాబట్టి ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు సాయినాథ్, ఉపాధ్యక్షులు ఎర్ర వీరేందర్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, సునీల్, కోశాధికారి నాగభూషణం, పుండరీకం, లక్ష్మణ్, నర్సింలు, కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఆక్రమణల తొలగింపు

- జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఆక్రమణల తొలగింపు







**అమీన్ పూర్, జనవరి 31, (సిరిన్యూస్)** : అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట వెళ్లే ప్రధాన రహదారిపై జిహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రహదారికి ఇరువైపుల అక్రమంగ వెలిసిన షెడ్లు, హోటల్ల, నిర్మాణాలను తొలగించారు, 100 ఫీట్ల రోడ్డులో ప్రయాణికుల రాకపోకలకు ఆటంకం కనిపిస్తూ నిర్మించిన తాత్కాలిక రేకుల షెడ్లను, హోటళ్ల నిర్మాణాలను, కర్రలతో వేసిన తడకలను జిహెచ్ఎంసి అధికారులు తమ సిబ్బందితో కలిసి ఆక్రమణలు గుర్తించి జెసిబి యంత్రాల సహాయంతో వాటిని తొలగించారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడని ఉద్దేశంతో అనుమతి లేకుండా రహదారిని ఆక్రమించిన వ్యాపార సముదాయలపై జిహెచ్ఎంసి అధికారులు కొరడా జూలిపించారు, కూల్చివేతలకు వచ్చిన అధికారులతో షాపు యాజమాన్లు వాగ్వాదానికి దిగారు, వ్యాపార నిర్మాణాలను ఏర్పాటు దశలోని అడ్డుకుంటే నష్టపోయే వారం కాదని, అప్పటి మున్సిపాలిటీ అధికారులు మ్యామ్యాలకు అలవాటు పడి నిర్మాణ దశలో అందిన కాడికి దండుకొని ఇప్పుడు వ్యాపారాలు సజావుగా సాగే సమయంలో ఆగమేఘాలపై వచ్చి కూల్చి వేయడం ఎంతవరకు సమంజసం అని అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీజీ వెంకటరమణ, ఆర్వో మనోహర్, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# పీజేఆర్ ఎన్‌క్లేవ్‌ను ప్రత్యేక జీహెచ్ఎంసీ డివిజన్‌గా ప్రకటించాలి


- మాజీ కౌన్సిలర్ మహాదేవ రెడ్డి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



**అమీన్ పూర్, జనవరి 31 (సిరిన్యూస్) :** అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని పీజేఆర్ ఎన్‌క్లేవ్‌ను ప్రత్యేక జీహెచ్ఎంసీ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) అధ్యక్షుడు కొత్తపల్లి మహదేవ రెడ్డి ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు లక్ష ఇరవై వేల జనాభా గల అమీన్ పూర్ సర్కిల్ ను కేవలం రెండు డివిజన్లుగ ఏర్పాటు చేయడం హేయమైన చర్య అని, మెరుగైన పరిపాలన, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగ మాధవపురి హిల్స్, జనప్రియ నైల్ వ్యాలీ, ఆర్టీసీ సువర్ణ వ్యాలీ, హెచ్ఎమ్‌టీ, వేదిరి, శిల్ప కాలనీలను కలుపుకొని పీజేఆర్ ఎంక్లేవ్ కాలనీ ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులతో కలిసి ఈరోజు నిరాహార దీక్ష చేపట్టామని తెలిపారు, ఈ ప్రాంతంలో సుమారు 50 వేలకుపైగా జనాభా నివసిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రత్యేక డివిజన్ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర పరిపాలనా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. చిన్న చిన్న సమస్యల పరిష్కారానికే అధికార కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పీజేఆర్ ఎన్‌క్లేవ్‌ను ప్రత్యేక జీహెచ్ఎంసీ డివిజన్‌గా ప్రకటించాలని, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ డిమాండ్‌ను పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మహిళలు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు.

# 6వ వార్డులో ఆట మొదలైంది

- బీఆర్ఎస్‌లోకి చేరే దిశగా మంతనాలు మాజీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ డేవిడ్



**అందోల్ జనవరి 31 (సిరి న్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఆరో వార్డు మాజీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ డేవిడ్ కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ లో చేరుతిన్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన ఈ రోజు నన్ను గుర్తించలేదని నన్ను గుర్తిస్తే నాకు ఆరో వార్డు నుంచి టికెట్టు ఇచ్చేవారు అని ప్రజలకు తెలియజేశాడు. కాంగ్రెస్ పార్టీ లో మీకు అవమానం జరిగిందని గ్రామ ప్రజలు మీరు పార్టీ వీడితేనే నీ విలువ కాంగ్రెస్ పార్టీ కీ తెలుస్తుంది అని ఆరో వార్డు ప్రజలు వారి ధీమా వ్యక్తపరుస్తున్నారు.





# కేతకిలో మహాశివరాత్రి ఉత్సవాలు
# పకడ్బందీగా నిర్వహించాలి

- **ఇన్విటేషన్ ఇచ్చి అవమానిస్తారా**
- **రాజీనామాకు సిద్దమైన పాలక మండలి చైర్మన్?**

**ఝరాసంగం జనవరి 31 సిరి న్యూస్ :** మొగిలి వనంలో కొలువు దీరిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 11 నుండి 19 వరకు జరిగే నవాహ్నిక బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా అన్నారు. మహాశివరాత్రి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు, జాతర నిర్వహణ ఏర్పాట్లపై శనివారం మండల కేంద్రంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఆర్డీఓ, జడ్పీ సీఈఓ జానకీరెడ్డితో కలిసి ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మహాశివరాత్రికి కేతకీ ఆలయానికి మన రాష్ట్రంతో పాటు కర్నాటక, మహారాష్ట్రల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహిళా భక్తులకు ప్రత్యేకంగా టాయిలెట్లు, ఏర్పాటు చేయాలని, స్నానాలకు అవసరమైనన్ని షవర్లు, మంచినీటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు. దేవస్థానం వరకు వెళ్లే కనెక్టివ్ రోడ్లను మరమ్మతులు చేయించి గుంతలు పూడ్చాలని, అవసరమైన చోట సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతర ఆవరణతో పాటు దేవస్థానం పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వాహణ నిరంతరం సక్రమంగా జరిగేలా చూడాలని, ఎక్కువ మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించు కోవాలని, బ్లీచింగ్, క్లోరినేషన్, ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ ఏఈని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ వారు జాతర ప్రాంతంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి,108 అంబులెన్స్ వాహనాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. అగ్నిమాపక శాఖ దేవస్థానం పరిసరాల్లో సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. భద్రతా పరంగా గుడి లోపల, బయట, పార్కింగ్ ప్రాంతాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, మహిళల భద్రతకు మహిళా పోలీస్ సిబ్బందిని నియమించాలని డీఎస్పీ సైదానయక్‌కు తెలిపారు. భక్తుల రాకపోకలకు అనుగుణంగా తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఎన్‌సీసీ విధ్యార్థులను పంపించాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు దివ్యాంగ భక్తుల కోసం వీల్‌చైర్స్ అందుబాటులో ఉంచాలని సీడీపీఓకు సూచించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తహసీల్దార్ ,ఎంపీడీఓతో కలిసి కోఆర్డినేషన్ చేసుకోవాలని దేవస్థానం ఈవోకు సూచించారు. సమావేశంలో తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీఓ మంజుల, ఈఓ శివరుద్రప్ప, సీఐ హన్మంతు, ఎస్ఐ క్రాంతికుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజీనామాకు సిద్దమైన పాలక మండలి చైర్మన్?

కేతకీ బ్రహ్మోత్సవాలకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశాన్ని ముందుగా ఆలయ ఆవరణలో నిర్వహించాలని అన్ని ఏర్పాట్లు చేశారు. చివరి నిమిషంలో అక్కడ నిర్వహించకుండా స్థానిక ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించారు. కేతకీ ఆలయ పాలక మండలి చైర్మన్ కు సమావేశం ఏర్పాటు చేయాలని ముందుగానే సూచనలు ఉండడంతో ఆయన నేరుగా సమావేశంలో పాల్గొనడానికి వచ్చారు. ఆర్డీఓ ఎన్నికల గైడ్‌లైన్స్ ప్రకారం చైర్మన్ పాల్గొనవద్దన్నారు. దీంతో సమావేశంలో పాల్గొనకుండానే చైర్మన్ వెళ్ళి పోయారు. సమావేశం ముగించుకుని అధికారులు ఆలయ పరిసరాలను పరిశీలించడానికి ఆలయానికి వెళ్ళి భోజనానంతరం ఆలయ కార్యలయంలో చైర్మన్, ఆర్డీఓకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇన్విటేషన్ ఇచ్చి అవమానించడం ఎంత వరకు కరెక్ట్ అని చైర్మన్ ప్రశ్నించారు. ఆలయ లిమిట్‌లో ఎన్నికల కోడ్ వర్తించనప్పటికి సమావేశం బయట జరిగినందున సమావేశానికి పిలువలేదని ఆర్డీఓ వివరించే ప్రయత్నం చేయగా ఇది సరైన పద్ధతి కాదని మీకు తోచింది మీరు చేసుకొండి మాకు తోచింది మేము చేస్తామని చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీఓ వెళ్ళిపోగా చైర్మన్ కోపంతో రాజీనామాకైనా సిద్దం అని ఆగ్రహంతో ఊగి పోయారు...



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# అగ్రవర్ణాల ముందు మేము కుర్చీలో కూర్చో వద్దా

- మేము ప్రజాస్వామ్యంలో లేమా అనీ వార్డు సభ్యుల ఆవేదన



**శివంపేట్ జనవరి 31 ( సిరి న్యూస్):** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలిచిన నాటి నుండి మమ్మల్ని స్థానిక సర్పంచ్ సమతా వేణుగోపాల్ రెడ్డి భర్త అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గ్రామ పంచాయతీ ముందు పలువురు వార్డు సభ్యులు ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలోని పాంబండ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరుపున మెజారిటీ వార్డుసభ్యులు గెలుపొందగా, ఉపసర్పంచ్ గా నాగనోళ్ల ఆంజనేయులును ఎన్నుకోవడం జరిగిందని, సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరుపున నాయిని సమతా వేణుగోపాల్ రెడ్డి గెలుపొందరని, అయితే ఎనిమిది వార్డుసభ్యలకు గాను కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 5 వార్డులు గెలుపొంది ఉపసర్పంచ్ స్థానాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకున్నది. మూడు వార్డు స్థానాలతో సరిపెట్టుకుని సర్పంచ్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇదంతా బాగానే ఉన్నాకానీ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యుల పదవి ప్రమాణస్వీకారం రోజున సర్పంచ్, ఉపసర్పంచ్ ఇరువురికి గతంలో మాదిరిగానే గ్రామపంచాయతీలో కుర్చీలు ఒకరి ప్రక్కన ఒకరికి ఉండేదని, ప్రమాణస్వీకారం తర్వాత సర్పంచ్ సమతా వేణుగోపాల్ రెడ్డి భర్త వేణుగోపాల్ రెడ్డి మాకు వేసిన కుర్చీలను సర్పంచ్ ఛాంబర్ ముందు నుండి తీయించారాని వార్డు సభ్యులు ఆరోపించారు. కుర్చీలు లేవు.. మీస్వంతంగా కుర్చీలు తెచ్చుకోండని గ్రామపంచాయతీ సిబ్బందితో చెప్పించడంతో కుర్చీలను మేమే స్వంతంగా తెచ్చుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మేము తెచ్చుకున్నవి వీల్ చైర్లు కావడంతో ఓర్వలేని సర్పంచ్ భర్త వేణుగోపాల్ రెడ్డి అధికారం చేతులుందని మమ్మల్ని కించపరిచే విదంగా వ్యవహారిస్తూ కుర్చీలనే అక్కడి నుండి తీసివేయించి, జీపిలోని స్టోర్ రూములో వేయించారాని ఆరోపించారు. కుర్చీలు తెచ్చుకున్నారా.. వ్యంగంగా విమర్శిస్తున్నాడని మహిళా వార్డు సభ్యురాలు బాలమణి ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు. అగ్రవర్ణాల ముందు అణగారిన వర్గాలము కుర్చీలపై కూర్చోవద్దా అంటూ వార్డుసభ్యులు నీరుడి శ్రీకాంత్, ఎర్ర శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. కుర్చీలు లేకుంటే నేల మీద కూర్చోవాలా అధికారులే తెల్చాలని, కుర్చీల విషయంలో మండల అధికారులు చర్యలు తీసుకోకుంటే మేము నేరుగా జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఉపసర్పంచ్ నాగనోళ్ల ఆంజనేయులు, దుబ్బ బాలమణి సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాస్, నీరుడి శ్రీకాంత్, కుమ్మరి యాదమ్మ గౌరయ్య పాల్గొన్నారు.

# ప్రతి ఆడబిడ్డకు 15000 ఆర్థిక భరోసా

- స్థానిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన సంఘ సేవకులు
- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా






**శివంపేట్ జనవరి 31 ( సిరి న్యూస్):** మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ శివంపేట గ్రామంలో మొన్న జరిగిన స్థానిక సంస్థల (సర్పంచ్) ఎన్నికలో ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,ఎన్నికల హామీలో భాగంగా గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు తన స్వంత నిధులనుండి 15000.పదిహేను వేల రూపాయలు అందిస్తానని తెలియజేశారు. గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం శనివారం రోజు గ్రామానికి చెందిన కర్రే బేబిషాలిని భర్త నవీన్ కు పుట్టిన ఆడబిడ్డకు గ్రామస్థుల సమక్షములో పబ్బ మహేష్ గుప్తా బాండ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తలిదండ్రుల ఐన పబ్బ స్వరూపారాణి,పబ్బ రమేష్ గుప్తా సూచన మేరకు గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు పదిహేను వేల ఇండియాన్ బ్యాంక్ బాండ్ అందజేస్తానని, ఇలా అందించడం చాల సంతోషంగా ఉంది అని అన్నారు. 15వేల రూపాయలు ఆ అడా పిల్లకు చదువుల నిమిత్తం గాని, పెళ్ళికి గాని భరోసాగా ఉంటదని,అలాగే ఎలక్షన్ లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తానని అన్నారుఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేష్, ఉప్ప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, పెద్ద గొట్టిముక్కుల సర్పంచ్ నవీన్ , గ్రామా అధ్యక్షులు లక్ష్మి నర్సయ్య వార్డు సభ్యులు ముయ్యడ్డి ముత్యాలు, కొవ్వూరి యాదగిరి,రెడ్డిపల్లి అశోక్, పెద్దగోని శ్రీనివాస్,పెద్దకోలా విక్రమ్, మాజీ పాలకవర్గం సభ్యులు పోచగౌడ్, కొండల్, సింహం , రామాగౌడ్, వెంకటేష్ వరగంటి రమేష్ పైనం యాదగిరి, అశోక్, గొండ స్వామి, నాగరాజు, జంగం నగేష్ , జంగం సురేష్, పెద్ద కోల్ల ప్రవీణ్ , పోచయ్య ,పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్‌పై రైతులకు అవగాహన

- ఆన్‌లైన్‌లోనే యూరియా కొనుగోలు చేసుకోవాలి
- వ్యవసాయ శాఖ అధికారిని స్రవంతి



**మనోహరాబాద్, జనవరి 31. సిరి న్యూస్ :** ఇకనుండి రైతులు యూరియా బస్తాలను ఆన్ లైన్ లోనే బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని స్రవంతి తెలిపారు. శనివారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లోని ఫర్టిలైజర్ షాప్ వద్ద పలువురు రైతులకు అవగాహన కల్పించారు. యూరియా బుకింగ్ ఆన్లైన్ లో ఎలా చేసుకోవాలో వారికి వివరించారు. యూరియా కోసం రైతుల షాపుల వద్దకు వస్తే యజమానులు ఆన్లైన్ ద్వారా ఎలా బుక్ చేసుకోవాలో రైతులకు వివరించాలని ఆమె సూచించారు. ఆన్లైన్లో బుకింగ్ చేసుకోకపోతే నేరుగా షాపుల వద్దకు వెళ్లి యూరియా కొనుగోలు చేయడానికి వీలు ఉండదని ఆమె గుర్తు చేశారు. ప్రతి రైతు ఆన్ లైన్ ద్వారానే యూరియాను బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు.

# స్టడీ బెంచీలు పంపిణీ




**శివంపేట్ జనవరి 31 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా శివాంపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్లెమింగ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల విద్యా అవసరాల కోసం స్టడీ బెంచీలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జె.ఎం. ప్రకాష్ మాట్లాడుతూ, విద్యే సమాజాభివృద్ధికి పునాదని, గ్రామీణ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా విద్యకు నిరంతరం మద్దతు అందిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ వి సైలజ సంస్థ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జి. రామ్‌కుమార్, జె. మనోహర్, ఎం. రత్నాకర్, జి. రాజేంద్రశివాంపేట గ్రామ సర్పంచ్ వెంకటేష్,ఉప సర్పంచ్ : మల్లేష్,కళాశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# కుల వివక్ష అమానుషం, చట్ట రీత్యా నేరం




**నార్సింగి, జనవరి 31 (సిరి న్యూస్) :** కుల వివక్ష అమానుషం, చట్ట రీత్యా నేరమని స్థానిక తహశీల్దార్ గ్రేస్ బాయి అన్నారు. శనివారం గ్రేస్ బాయి ఆధ్వర్యంలో మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతీ మాసం నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం జరుపుతామని, ఇందులో ప్రజలకు రాజ్యాంగంలో వారికి కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. స్థానిక సర్పంచ్ సంతోష గొండ స్వామి మాట్లాడుతూ కుల వివక్ష చట్ట రీత్యా నేరమని మనుషులు అందరూ సమానమని, కుల వివక్ష సరి కాదని, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కును కల్పించిందని అన్నారు. ఒకప్పుడు కుల వివక్ష విర్రవీగేదని, అంటరాని తనం వల్ల బడుగు వర్గాల బ్రతుకులు దుర్భరమయ్యేవని, భారత రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంతటి వారికి కూడా వివక్ష తప్పలేదని అన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని, ప్రజలు చైతన్యవంతం అయ్యారని, ఇది శుభ పరిణామమని అన్నారు. ప్రతీ ఒక్కరూ తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంతోష గోండ స్వామి యాదవ్, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, మేఘన, ఎఎస్ఐ మిస్బాహ్ ఉద్దీన్, జి.పి.ఓ అన్నపూర్ణ, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.